క్లుప్తంగా

నేడు సర్వసభ్య సమావేశం

ఇంద్రవెల్లి: మండల కేంద్రంలోని రైతువేదికలో శుక్రవారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో పుష్పలత గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అధికారులు తమ ప్రగతి నివేదికలతో హాజరు కావాలని కోరారు.

'ఎంపీ, ఎమ్మెల్యేలు రాజీనామా చేయాలి'

ఉట్నూర్‌రూరల్: మణిపూర్ ఘటనపై కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ దేశంలోని గిరిజన ఎంపీ, ఎమ్మెల్యేలు రాజీనామా చేయాలని మణిపూర్ కూకి మహిళలపై అకృత్యాల వ్యతిరేక కమిటీ డిమాండ్ చేసింది. గురువారం ఐబీ చౌరస్తా నుంచి ఉద్యోగులు, ప్రజాసంఘాల నాయకులు నిరసన ర్యాలీ నిర్వహించారు. మానవ హక్కుల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు ఆత్రం భుజంగ్‌రావు, ఆదివాసీ మహిళా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆత్రం సుగుణ, ముడుగు శామ్యూల్, బానోత్ రామారావు, నేతావత్ రాందాస్, శ్రీనివాస్, వీరయ్య, ప్రకాశ్, చంద్రకాంత్ పాల్గొన్నారు.

రైతుల పక్షపాతి సీఎం కేసీఆర్

తలమడుగు: సీఎం కేసీఆర్ రైతుల పక్షపాతి అని బీఆర్ఎస్ మండల కన్వీనర్ వెంకటేశ్ అన్నారు. గురువారం మండలంలోని రుయ్యాడి గ్రామంలో సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. ఇచ్చిన హామీ ప్రకారం.. రైతులకు రుణమాఫీ చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో నాయకులు జీవన్ రెడ్డి, పోతరెడ్డి, రాజేశ్వర్, రాంబాయి, నర్సింహులు, మహేష్, గంగాధర్, లక్ష్మణ్, దూస సంతోష్, మల్లేష్ యాదవ్, జావిద్ పాల్గొన్నారు.

అప్రమత్తంగా ఉండాలి

జైనథ్: ప్రజలు సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని జైనథ్ పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ నయనతా అన్నారు. గురువారం సిబ్బందితో కలిసి మండలంలోని ఆకుర్ల గ్రామంలో వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామస్తులకు వైద్య పరీక్షలు చేసి, మందులు పంపిణీ చేశారు. తమ చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. కండ్ల కలకపై అవగాహన కల్పించి, మందులు అందజేశారు.

మాంగ్ కులస్తులను ఆదుకోవాలి

బజార్‌హత్నూర్: ఎస్సీ వర్గంలో అత్యంత వెనుకబడిన మాంగ్ కులస్తులకు దళితబంధు, గృహలక్ష్మి పథకాలలో ప్రాధాన్యత ఇచ్చి ఆదుకోవాలని మాంగ్ సమాజం రాష్ట్ర కోశాధికారి కాంబ్లే కుశాల్, జిల్లా అధ్యక్షుడు గడకరే పరుశురాంలు కోరారు. గురువారం బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావ్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో మాంగ్ కులస్తులు పాల్గొన్నారు.

'గృహలక్ష్మి' దరఖాస్తుల పరిశీలన

బేల: మండలంలోని అవాల్‌పూర్ గ్రామంలో గృహలక్ష్మి దరఖాస్తులను గురువారం ఎంపీడీవో మహేందర్‌కుమార్ పరిశీలించారు. ఇంటింటికీ వెళ్లి ఇందిరమ్మ ఇల్లు పొందిన వారి వివరాలపై, స్లాబ్ ఉన్న వారి వివరాలపై ఆరా తీశారు. రాష్ట్ర ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం లబ్ధిదారులను ఎంపిక చేస్తామన్నారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి సురేశ్, సిబ్బంది ఉన్నారు.

మాస్టర్ ప్లాన్ రద్దు చేయాలి

ఆదిలాబాద్: నిర్మల్ మున్సిపాలిటీ నూతన మాస్టర్ ప్లాన్ రద్దు చేయాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు చిట్యాల సుహాసిని రెడ్డి కోరారు. గత రెండు రోజులుగా బీజేపీ నాయకుడు ఏలేటి మహేశ్వర్ రెడ్డి నిర్మల్ జిల్లా కేంద్రంలో చేపడుతున్న ఆమరణ నిరాహార దీక్షకు గురువారం సంఘీభావంప్రకటించారు. ఆమె వెంట జిల్లా బీజేపీ నాయకులు శివయ్య, సతీష్, వెంకట్ రెడ్డి, శ్రీనివాస్ ఉన్నారు.

రెగ్యులరైజ్ చేయాలి

కైలాస్‌నగర్: జాతీయ ఆరోగ్య మిషన్ పథకంలో పనిచేస్తున్న సెకండ్ ఏఎన్‌ఎంలను రెగ్యులరైజ్ చేయాలని డీసీసీ అధ్యక్షుడు సాజిద్‌ఖాన్ డిమాండ్ చేశారు. ఉద్యోగ భద్రత కల్పించాలనే డిమాండ్‌తో సెకండ్ ఏఎన్‌ఎంలు కలెక్టర్ కార్యాలయం ఎదుట చేపట్టిన సమ్మె రెండోరోజుకు చేరింది. గురువారం ఆయన సమ్మె శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తాము అధికారంలోకి వస్తే కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ విధానాన్ని రద్దు చేస్తామని ప్రకటించిన సీఎం కేసీఆర్ దాన్ని విస్మరించి కాంట్రాక్ట్ ఉద్యోగుల భవిష్యత్‌తో చెలగాటమాడుతున్నారని ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సాధ్యమైన ఏఎన్‌ఎంల రెగ్యులరైజేషన్ తెలంగాణలో ఎందుకు సాధ్యంకాదని ప్రశ్నించారు. ప్రభుత్వం స్పందించేదాకా ఏఎన్‌ఎంల పోరాటానికి అండగా ఉంటామని భరోసానిచ్చారు.

ధర్నా విజయవంతం చేయండి

తాంసి: ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని శనివారం తపస్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద చేపట్టే ధర్నాను విజయవంతం చేయాలని టీపీయూఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోపికృష్ణ కోరారు. గురువారం భీంపూర్ మండల కేంద్రంలో ఉపాధ్యాయులతో కలిసి పోస్టర్ ఆవిష్కరించారు.

పత్తిసాగులో నూతన ఒరవడి

- మల్చింగ్, అమృత్ ప్యాటర్న్ పద్ధతిలో పంటల సాగు
- తగ్గిన పెట్టుబడి.. పెరిగిన దిగుబడి



మల్చింగ్ పద్ధతిలో సాగు చేస్తున్న పత్తి

గుడిహత్నూర్: ఆదిలాబాద్ జిల్లా తెల్లబంగారం సాగుకు ప్రసిద్ధి. జిల్లాలోని కాటన్ పరిశ్రమ ఆసియా ఖండంలో పేరుగాంచింది. ఇక్కడి రైతుల ప్రధాన పంట పత్తి. ఖరీఫ్ ప్రారంభంలోనే లోతు దుక్కులు దున్ని పత్తి విత్తుకుంటారు. గింజ మొలకెత్తడమే తరువాయి అరకలు, సస్యరక్షణ చర్యలు చేపట్టి మంచి దిగుబడులు సాధించేందుకు చర్యలు తీసుకుంటారు. ఈ క్రమంలో కష్ట, నష్టాలను అధిగమిస్తూ పత్తి సాగు చేస్తున్నారు జిల్లా రైతులు.

ఆశాజనకంగా పత్తి..

గుడిహత్నూర్ మండలంలోని కొల్హారీ గ్రామ రైతులు మాత్రం గత మూడేళ్లుగా పత్తి సాగులో కొత్త ఒరవడికి పునాదులు వేశారు. మల్చింగ్, అమృత్ ప్యాటర్న్ విధానంతో పత్తి సాగు చేసి అధిక దిగుబడులు సాధిస్తున్నారు. ప్రస్తుతం ఈవిధానంతో సాగు చేస్తున్న పత్తి ఆశాజనకంగా ఉంది. గత ఏడాది మంచి ఫలితాలు సాధించిన రైతులను చూసి ఈసారి అనేక మంది రైతులు వీరికి తోడై ఈపద్ధతుల్లో పత్తి సాగు చేస్తున్నారు.

మల్చింగ్ పద్ధతిలో సాగు..

కొల్హారీ గ్రామానికి చెందిన కొంత మంది రైతులు గత రబీలో పుచ్చకాయ, ఖర్బూజా సాగు చేశారు. సాగుకు ముందు ఎత్తు మడులు వేసి మడులపై మల్చింగ్ షీటు పరుస్తారు. పంటలు పూర్తయ్యాక నేలను అలాగే ఉంచి జూన్‌లో యథావిధిగా మల్చింగ్ షీటుపై పత్తి గింజలు విత్తుకుంటారు. మండల వ్యాప్తంగా ఈఖరీఫ్ సీజనులో సుమారు 30 వేల ఎకరాల్లో సాధారణ పద్ధతిలో పత్తి సాగవుతుండగా.. మల్చింగ్ పద్ధతిలో 20 ఎకరాల్లో పత్తి, 6 ఎకరాల్లో కంది సాగు చేస్తున్నారు.

సాగు విధానం ఇలా..

పంట మొక్కల చుట్టూ ఉండే వేర్లను ఏవేని పదార్థాలతో కప్పి ఉంచడాన్ని మల్చింగ్ అంటారు. ఈ పద్ధతికి ఎండిన ఆకులు, రంపపు పొట్టు, చెరుకు పిప్పి, చిన్న గులకరాళ్లు లేదా ప్లాస్టిక్ షీట్‌ను వాడుతారు. ఈ పద్ధతి ద్వారా కలుపు నివారణ ఖర్చులు, నేల తేమను కోల్పోకపోవడం, తక్కువ ఎరువుల ఖర్చులు, నేల గట్టి పడకుండా చూడడం, తదితర లాభాలు ఉంటాయి.

అమృత్ ప్యాటర్న్ పద్ధతి..

సాధారణంగా జిల్లా వ్యాప్తంగా పత్తిని 3/3, లేదా 3/పాపులేషన్ లేదా 4/పాపులేషన్ పద్ధతుల్లో సాగు చేస్తారు. అయితే నూతన సాగు విధానం గురించి మహారాష్ట్రలోని బంధువుల నుంచి తెలుసుకున్న విజయ్ గత ఏడాది ఈ పద్ధతిలో పత్తి సాగు చేసి మంచి ఫలితాలు సాధించాడు. ఈ పద్ధతిలో మొదటి వరుసకు రెండో వరుసకు మధ్య దూరం 1/4, రెండో వరసకు మూడో వరుసకు మధ్య 1- 6 అడుగుల దూరం ఉంటూ మొక్క మొక్కకూ మధ్య అడుగు దూరం ఉంటుంది. అంటే చేనులో మొదటి వరుస రెండో వరసకు 4 అడుగుల దూరం, దీని పక్కనే మరో వరుస 6 అడుగుల దూరం ఉంటుంది. మళ్లీ ఇదే తీరున చేను మొత్తం విత్తుకోవడం జరుగుతుంది.

పంట బాగుంది



ఏఈవో సాయిప్రణీత్ సలహాలతో పుచ్చకాయం పంటకు వేసిన మల్చింగ్‌ను వృథా చేయకుండా దానిపై పత్తి విత్తుకొని సాగు చేస్తున్నా. ప్రస్తుతం పంట ఆశించిన దానికన్నా బాగుంది.

– జనార్దన్ రైతు, మన్నూర్

అధిక దిగుబడి సాధించా



గత ఏడాది ఈపద్ధతిలో పత్తి సాగు చేసి ఎకరానికి 20 క్వింటాళ్ల దిగుబడి సాధించా. ఈసారి సాగు విస్తీర్ణ పెంచాను. మండలంలో ఈపద్ధతిలో రైతులు పత్తి సాగు చేస్తున్నారు.

– ఫడ్ విజయ్, రైతు, కొల్హారీ

'మాటతప్పిన సీఎం కేసీఆర్'



జైనథ్: వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

గుడిహత్నూర్: అర్హులైన అందరికీ డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఇస్తామని సీఎం కేసీఆర్ మాట తప్పారని జెడ్పీటీసీ పతంగే బ్రహ్మానంద్, బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి కేంద్రే లక్ష్మణ్ అన్నారు. గురువారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట బైఠాయించి నిరసన తెలిపారు. ఎన్నికల లబ్ధి కోసమే గృహలక్ష్మి పథకం పేరుతో రూ.3 లక్షలు ఇస్తామంటూ.. సీఎం కేసీఆర్ ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. అనంతరం ఆర్ఐ రెడ్యానాయక్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ భరత్, పీఏసీఎస్ చైర్మన్ సంజీవ్ ముండే, బీజేపీ మండలాధ్యక్షుడు జాడి సుభాష్, ఉపాధ్యక్షుడు తరుణ్ గిత్తే, బోడ్కే జగన్, కోండిబా, గోపినాథ్, శివ, రవి, శ్రీధర్, ఆకాష్, రాజేందర్ పాల్గొన్నారు.

అర్హులందరికీ గృహలక్ష్మి మంజూరు చేయాలి

జైనథ్: అర్హులందరికీ గృహలక్ష్మి మంజూరు చేయాలని బీజేపీ మండల అధ్యక్షుడు కట్కం రాందాస్ డిమాండ్ చేశారు. గురువారం డిప్యూటీ తహసీల్దార్ రాజేశ్వరికి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. 2014లో అందరికీ డబుల్ బెడ్ రూంలు నిర్మించి ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన కేసీఆర్, ఆతరువాత విస్మరించారని అన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న వేళ గృహలక్ష్మి పేరిట ప్రజలను మోసం చేస్తున్నాడని ఆరోపించారు. బీసీ రుణాలు ఊరికి ఒకరిద్దరికి ఇచ్చి మిగిలిన వారికి మొండిచేయి చూపిందన్నారు. రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు బుద్ధి చెప్పాలన్నారు. ఆయన వెంట ప్రతాప్ రెడ్డి, రమేశ్ రెడ్డి, సత్యనారాయణ, పోతురాజు రమేష్, సురేశ్‌రెడ్డి, బింగి వెంకన్న ఉన్నారు.



నేరడిగొండ: ర్యాలీ నిర్వహిస్తున్న బీజేపీ నాయకులు

నేరడిగొండ: పేదలకు డబుల్ బెడ్‌రూంలు మంజూరు చేయాలని బీజేపీ మండల అధ్యక్షుడు సోనయ్య హీరాసింగ్, బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి చొక్కాపెల్లి రాములు అన్నారు. గురువారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ముందుగా ప్రధాన విధుల గుండా ర్యాలీ నిర్వహించి, సీనియర్ అసిస్టెంట్ మీరాబాయికి వినతిపత్రం అందజేశారు. ఎన్ని జిమ్మిక్కులు చేసినా కేసీఆర్‌ని నమ్మే స్థితిలో ప్రజలు లేరని అన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు సాబ్లే సంతోష్ సింగ్, రాథోడ్ రాజశేఖర్, గట్టు నారాయణ, ధర్మపురి రాఘవులు, బాక్రే లక్ష్మణ్, అనుపట్ల సంజీవ్, జమీర్, లింగంపల్లి సురేశ్, జాదవ్ భీంరావ్, బాక్రే శేఖర్, బొంతుకుల శ్రీను పాల్గొన్నారు.

నాణ్యమైన భోజనం అందించాలి



మాట్లాడుతున్న ఏటీడీవో నిహారిక

ఆదిలాబాద్‌రూరల్: ఆశ్రమ పాఠశాలలోని విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని ఏటీడీవో నిహారిక అన్నారు. వంట గదిని, స్టోర్ రూంను పరిశుభ్రంగా ఉంచుకునేలా చూడాలన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో ఆదిలాబాద్ డివిజన్ పరిధిలోని హెచ్‌ఎం, హెచ్‌డబ్ల్యూవో, ఎస్‌సీఈఆర్పీలతో సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ.. విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. అనారోగ్యానికి గురైతే వెంటనే ఆసుపత్రికి తీసుకెళ్లి వైద్య చికిత్సలు చేయించడంతో పాటు హెల్త్ రిజిస్టర్ మెంటెన్ చేయాలన్నారు. సమావేశంలో ఏటీడీవో కార్యాలయ జూనియర్ అసిస్టెంట్ సంజీవ్, హెచ్‌ఎం, వార్డెన్లు పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని ఆందోళన



తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

నార్నూర్: ఏజెన్సీలోని మారుమూల మండలమైన నార్నూర్‌లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని బహుజన జాగృతి సేన (బీజేఎస్) ఆధ్వర్యంలో విద్యార్థులు ఆందోళన చేపట్టారు. గురువారం గాంధీచౌక్ నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ వెళ్లి, తహసీల్దార్ రాజలింగంకు వినతిపత్రం అందజేశారు. జిల్లా అధ్యక్షుడు బుద్ధరతన్ మాట్లాడుతూ.. డిగ్రీ కళాశాల లేకపోవడంతో ఉన్నత చదువుల కోసం విద్యార్థులు పట్టణాలకు వెళ్లలేక ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. చాలా ప్రభుత్వ పాఠశాలలు అపరిశుభ్రంగా ఉన్నాయన్నారు. విద్యార్థుల సంక్షేమం, ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని పాఠశాలలో వసతులు కల్పించాలని కోరారు.

సంక్షిప్తం..

పరామర్శ

బోథ్: మండలంలోని కౌఠ(బి) గ్రామానికి చెందిన ఇట్టెడి నర్సమ్మ, జనార్దన్‌రెడ్డి, కాంబ్లే రాకేశ్, అన్నెపాక లక్ష్మణ్‌లు ఇటీవల మృతి చెందారు. కాగా మృతుల కుటుంబాలను బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు గురువారం పరామర్శించారు.

నేరడిగొండ: మండలంలోని తేజాపూర్ గ్రామానికి చెందిన వంజరి రాజేశ్వర్ ఇటీవల ప్రమాదవశాత్తు మృతి చెందాడు. విషయం తెలుసుకున్న బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు గురువారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.

ఎమ్మెల్యేను కలిసిన తహసీల్దార్

నేరడిగొండ: ఇటీవల బాధ్యతలు చేపట్టిన నేరడిగొండ తహసీల్దార్ సంతోష్‌రెడ్డి గురువారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావ్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేశారు.

తలమడుగు: ఇటీవల నూతన తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన తాహసీల్దార్ రాజ్‌మోహన్ గురువారం జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే రాథోడ్ బాపురావ్‌ను కలిశారు. కార్యక్రమంలో బోథ్ అధికార ప్రతినిధి మొట్టే కిరణ్ కుమార్, ఝరి సొసైటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

తహసీల్దార్‌కు సన్మానం

ఆదిలాబాద్‌అర్బన్: ఇటీవల ఆదిలాబాద్ అర్బన్ తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన సంపత్ శ్రీనివాస్‌ను జిల్లా టీఎన్జీవోస్ యూనియన్ సభ్యులు గురువారం మర్యాద పూర్వకంగా కలిసి, సన్మానించారు. నాయకులు సంద అశోక్, ఎడ్ల నవీన్‌కుమార్, తిర్మల్‌రెడ్డి, చంద్రశేఖర్, సాయి, విజయ్, సంజయ్ పాల్గొన్నారు.

సభ్యత్వం నమోదు

ఆదిలాబాద్‌అర్బన్: ఆదిలాబాద్ టీఎన్జీవోస్ యూనియన్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని గురువారం ప్రారంభించారు. యూనియన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సంద అశోక్, ఎడ్ల నవీన్ కుమార్ ఆధ్వర్యంలో సహకార శాఖ ఉద్యోగులకు సభ్యత్వం అందజేశారు. సహకారశాఖ ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు సంద అశోక్, కార్యదర్శి ఎడ్ల నవీన్ కుమార్, తిర్మల్‌రెడ్డి, విక్రాంత్, నయీం, సంజయ్, నరేష్ కృష్ణారెడ్డి, అమ్రేష్ పాల్గొన్నారు.

ఎన్ఎస్‌యూఐ కమిటీ ఎన్నిక

ఉట్నూర్‌రూరల్: ఎన్ఎస్‌యూఐ ఉట్నూర్ మండల కమిటీని గురువారం ఎన్నుకోవడం జరిగిందని జిల్లా ప్రధాన కార్యదర్శి రాథోడ్ కల్యాణ్ తెలిపారు. మండల అధ్యక్షుడిగా నవీన్, ఉపాధ్యక్షుడిగా కార్తీక్, ఫయ్యాజ్, ప్రధాన కార్యదర్శులుగా వివేక్, సాయితేజ, నాందేవ్, కార్యదర్శులుగా గోవింద్, పవన్, శశివర్ధన్, బాదల్‌లను ఎన్నుకున్నారు. మారుతి, శంశీకృష్ణ, కృష్ణ, కిరణ్, ప్రణయ్, అభిలాశ్, ఆకాశ్, ఆర్యన్, వంశీ, చరణ్, వెంకటేశ్ పాల్గొన్నారు.

హిందూ ఉత్సవ సమితి..

ఉట్నూర్‌రూరల్: హిందూ ఉత్సవ సమితి ఉట్నూర్ కార్యవర్గాన్ని మండల కేంద్రంలోని హనుమాన్ మందిరంలో గురువారం ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా అరికిల్ల కేశవ్, అధ్యక్షుడిగా ఠాకూర్ గోపాల్‌సింగ్, ప్రధాన కార్యదర్శిగా బింగి వెంకటేశ్, కార్యనిరవాహణ కార్యదర్శిగా బలిస్తే రామారావు, కోశాధికారిగా అక్షింతల తిరుపతి, ఉపాధ్యక్షుడిగా కాలేరి గంగాధర్, పున్నం శ్రీనివాస్, నగేశ్, రామిని అనీల్, సంతోశ్, సంజీవ్ రెడ్డి, సహ కార్యదర్శులుగా మహేశ్, ఆనంద్‌రావు, రమేశ్, చేపూరి సాయికృష్ణ, రాపెల్లి రవి, మడావి వసంత్‌లను ఎన్నుకున్నారు.

గాలికుంటు టీకాలు వేయించాలి

ఇంద్రవెల్లి: పశువులకు వ్యాధులు సోకకుండా గాలికుంటు టీకాలు వేయించాలని ఎంపీపీ పోటే శోభాబాయి అన్నారు. గురువారం మండలంలోని అందునాయక్‌తండా గ్రామంలో పశువైద్య శిబిరం ఏర్పాటు చేసి, గాలికుంటు టీకాలు వేశారు. కార్యక్రమంలో పశు సంవర్ధక శాఖ జిల్లా అధికారి కిషన్, పశువైద్యాధికారి రమేశ్, విజయ డైయిరీ సూపర్‌వైజర్ అనిల్‌కుమార్, సిబ్బంది ఆత్రం రాందాస్, జాదవ్ హీరాలాల్ పాల్గొన్నారు.

నగదు రహిత లావాదేవీలపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న అధికారులు

ఇంద్రవెల్లి: ప్రజలు, రైతులు నగదు రహిత లావాదేవీలపై అవగాహన పెంచుకోవాలని నాబార్డు ఎఫ్ఎల్‌సీ లోక రాంరెడ్డి, ఇంద్రవెల్లి ఏడీసీసీ బ్యాంకు మేనేజర్ మెస్రం కోసేరావ్‌లు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని పీఏసీఎస్ కార్యాలయం ఎదుట నాబార్డు, ఏడీసీసీ బ్యాంకు ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కల్పించారు. ప్రతిఒక్కరికీ బ్యాంకులో పొదుపు ఖాతా తప్పని సరిగా ఉండాలన్నారు. సైబర్ నేరాలపై తీసుకోవాల్సిన జాగ్రతలపై వివరించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ సీఈవో ధరంసింగ్, సునీల్, లక్ష్మణ్, సురేశ్ పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పనకు కృషి

- బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావ్



రోడ్డును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే రాథోడ్ బాపురావ్

బజార్‌హత్నూర్: గ్రామాల్లో రవాణా సౌకర్యాలు, మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం కృషి చేస్తోందని బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావ్ అన్నారు. గురువారం మండలంలోని రాంపూర్, సుంగుగూడ గ్రామాల సమీపంలో కోతకు గురైన రోడ్లను పరిశీలించారు. వారం రోజుల్లో మరమ్మతులు చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రుక్మాన్‌సింగ్, బీఆర్ఎస్ మండల కన్వీనర్ కానిందే రాజారాం, పరచ సాయన్న, నరేశ్, నర్సారెడ్డి, లక్ష్మణ్, రఘున్‌రెడ్డి, అంకుష్, సంతోష్, పరమేశ్వర్, నాగోరావ్, ప్రకాష్, ఊషన్న, విద్యాసాగర, లక్కం శంకర్, మహబూబ్, సాయిచైతన్య పాలొన్నారు.

కజ్జర్ల గ్రామంలో ఎమ్మెల్యే పర్యటన

తలమడుగు: మండలంలోని కజ్జర్ల గ్రామంలో గురువారం బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావ్ పర్యటించారు. నూతనంగా నిర్మిస్తున్న శబరిమాత ఆశ్రమ పనులను పరిశీలించారు. కుష్ఠ సర్వే చేస్తున్న సిబ్బందితో మాట్లాడి ప్రతీ ఇంటికీ వెళ్లి సర్వే చేపట్టాలన్నారు. బోథ్ అధికార ప్రతినిధి మొట్టే కిరణ్ కుమార్, పీఏసీఎస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, వెంకట్ రెడ్డి ఉన్నారు. కజ్జర్ల గ్రామానికి చెందిన ఉప సర్పంచ్ ప్రశాంత్ తండ్రి ఇటీవల పాముకాటుతో మరణించాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కుటుంబ సభ్యులను పరామర్శించారు.

పేదల సంక్షేమమే ధ్యేయం

ఎదులాపురం: పేదల సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ ప్రభుత్వం పని చేస్తోందని బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు అన్నారు. బోథ్ నియోజకవర్గానికి చెందిన పలువురు లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు మంజూరు కాగా ఆదిలాబాద్ పట్టణం టైలర్స్‌కాలనీ ఆయన నివాసంలో గురువారం లబ్ధిదారులకు అందజేశారు. అర్హులైన నిరుపేదలు సీఎంఆర్ఎఫ్‌ను సద్వినియోగించుకోవాలన్నారు.

చట్టాలపై అవగాహన అవసరం



అవగాహన కల్పిస్తున్న షీటీం ఎస్సై సునీత

బోథ్: ఆడ పిల్లలు, మహిళల రక్షణ కోసం అనేక చట్టాలు ఉన్నాయని, ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని షీటీం ఎస్సై సునీత అన్నారు. బోథ్ మండల కేంద్రంలోని మోడల్ స్కూల్, కేజీబీవీ, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించారు. బోథ్ సీఐ భీమేష్ మాట్లాడుతూ... ఎవరైనా ఆకతాయిలు ఇబ్బందికి గురిచేస్తే వెంటనే 100కు డయల్ చేయాలన్నారు. సైబర్ నేరాలు, 1930 నంబర్ బాల్య వివాహాలు, మానవ అక్రమ రవాణా, క్యూఆర్ కోడ్, ఫోక్సో యాక్ట్, చట్టాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మహిళ సాధికారత కేంద్రం ఆదిలాబాద్ జిల్లా మిషన్ కోఆర్డినేటర్ యశోద, హెడ్ కానిస్టేబుల్ సత్యమోహన్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పారిశుధ్యంపై అవగాహన కల్పించాలి



డంపింగ్ యార్డు పరిశీలిస్తున్న డీపీవో

నేరడిగొండ: పారిశుధ్యంపై ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ అన్నారు. గురువారం మండలంలోని తేజాపూర్ గ్రామాన్ని సందర్శించారు. ఉన్నత పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాలు, నర్సరీ, డంపింగ్ యార్డు, శ్మశాన వాటికలను పరిశీలించి, పారిశుధ్యంపై అవగాహన కల్పించారు. అలాగే గ్రామ పంచాయతీ రికార్డులను తనిఖీ చేశారు. గ్రీన్ విలేజ్‌లో భాగంగా ప్రతిఇంటిపై సౌర విద్యుత్ పలకలు ఏర్పాటు చేసుకొని విద్యుత్‌ను ఆదా చేసుకోవాలని ప్రజలకు సూచించారు. ఎంపీవో శోభన, పంచాయతీ కార్యదర్శి ఠాకూర్ సునీల్ సింగ్, కారోబారి కమలాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

'అనర్హుల పేర్లు తొలగించాలి'



తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న గ్రామస్తులు

ఇచ్చోడ: ఇళ్ల స్థలాల జాబితా నుంచి అనర్హుల పేర్లను తొలగించాలని అడేగామ(కె) గ్రామస్తులు డిమాండ్ చేశారు. గురువారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. ప్రజా ఫిర్యాదుల విభాగంలో జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినా.. న్యాయం జరగడం లేదున్నారు. అర్హులు కాకుండా అనర్హులకు స్థలాలు ఇవ్వడంలో మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ మామూళ్లు తీసుకున్నారని ఆరోపించారు. దరఖాస్తు చేసుకోని వారికి సైతం ఇళ్ల స్థలాలు కట్టబెట్టారని మండిపడ్డారు. ఒకే ఇంట్లో రెండు ఇంటి స్థలాలను మంజూరు చేశారన్నారు. భూములు ఉన్న వారికి ఇళ్ల స్థలాల లబ్ధిదారులుగా ఎలా ఎంపిక చేశారని ఆర్ఐని నిలదీశారు. అవకతవకలకు పాల్పడిన ఆర్ఐపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

'నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవు'



రికార్డులను పరిశీలిస్తున్న డిప్యూటీ డైరెక్టర్

సిరికొండ: ఉపాధ్యాయులు విధుల పట్ల నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని ఐటీడీవో డిప్యూటీ డైరెక్టర్ దిలీప్ కుమార్ హెచ్చరించారు. గురువారం మండలంలోని రిమ్మ ఆశ్రమ పాఠశాలను సందర్శించారు. వంట గది, తరగతి గదులు, డైనింగ్ హాల్, నీటి ట్యాంకులను, రికార్డులను పరిశీలించారు. విద్యార్థులను కలిసి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం.. భోజనం అందించాలని సిబ్బందికి సూచించారు. మండలంలోని తిమ్మపూర్ పాఠశాల మూసి ఉండడంతో ఉపాధ్యాయుడిపై చర్యలు తీసుకుంటామన్నారు. ఆయన వెంట ట్రైబల్ ఆఫీసర్ సౌజన్య, ఎంపీపీ పెందుర్ అమృత్‌రావు, సర్పంచ్ పెందుర్ అమృత్‌రావు, శంకర్, తదితరులు ఉన్నారు.

నాణ్యమైన విద్యనందించాలి

ఇచ్చోడ: ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించాలని ఐటీడీఏ డీడీ దిలీప్‌కుమార్ అన్నారు. గురువారం మండలంలోని మేడిగూడ ఆశ్రమ పాఠశాలను తనిఖీ చేశారు. విద్యార్థులు, ఉపాధ్యాయులతో వేర్వేరుగా సమావేశమై వంటలను పరిశీలించారు. ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు నాణ్యమైన భోజనం, విద్యనందించే విధంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రత్యేక చొరవ చూపాలన్నారు. తరగతి గదిలో బోధన తీరును పరిశీలించి, పదో తరగతి విద్యార్థులకు గణితం బోధించారు. ఆయన వెంట ఏటీడీవో సౌజన్య, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అనుష, తదితరులున్నారు.

సమగ్ర బోధన చేపట్టాలి

ఉట్నూర్‌రూరల్: శిక్షణలో నేర్చుకున్న అంశాలతో గిరిజన విద్యార్థులకు సమగ్ర బోధన చేపట్టాలని గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ దిలీప్‌కుమార్ అన్నారు. గురువారం కుమురంభీం ప్రాంగణంలోని పీఎంఆర్సీ సమావేశ మందిరంలో గత కొన్ని రోజులుగా నిర్వహిస్తున్న స్కూల్ అసిస్టెంట్ శిక్షణ ముగింపు కార్యక్రమంలో మాట్లాడారు. రానున్న పదో తరగతి పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ మార్కులు సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఏఎంవో జగన్, తదితరులు పాల్గొన్నారు.